# అండగా ఉంటా.. మరింత అభివృద్ధి చేస్తా

- ఆపదొస్తే ఆదుకుంటా ..
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండలో ఎన్నికల ప్రచారం



నల్లగొండ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చకిలం అనిల్‌కుమార్

నల్లగొండ, నవంబర్ 11 : మరోసారి అవకాశం ఇవ్వండి..ఆశీర్వదించి అసెంబ్లీ పంపండి.. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఆపదొస్తే ఆదుకుంటా, నల్లగొండను మరింత అభివృద్ధి చేస్తానని నల్లగొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 33, 47వ వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20 ఏండ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న నల్లగొండను బీఆర్‌ఎస్ ప్రభుత్వ సహకారంతో చేస్తున్న అభివృద్ధి కారణంగా పట్టణం పది కిలో మీటర్ల వరకు విస్తరించిందన్నారు. నల్లగొండకు టూరిస్ట్ పర్యాటకుడి లాగా ఏడాదికోసారి వచ్చే వెళ్లే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వాళ్లు కావాలా లేదా ఏడాది పొడవునా ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకుడు కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారురు. ప్రధానంగా వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ వార్డులో ప్రజలు పెద్ద సంఖ్యలో కంచర్లకు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు తిలక దిద్ది విజయం బీఆర్‌ఎస్‌దే అన్న అని కంచర్లకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో రూ.1,400 కోట్లు వెచ్చించి పది కిలోమీటర్ల మేరకు ఈ పట్టణాన్ని విస్తరిస్తుంటే దీన్ని పట్టించుకోకుండా మున్సిపల్ వైస్ చైర్మన్‌తో పాటు కొందరు కౌన్సిలర్లు డబ్బు సంచుల కోసం పార్టీ మారినట్లు విమర్శించారు. అబ్బగోని రమేశ్ అవినీతికి కేరాఫ్ అని వార్డు అభివృద్ధిని గురించి పట్టించుకోలేదన్నారు. అలాంటి నాయకులకు తగిన బుద్ధి చెప్పాలంటే ఈ ఎన్నికల్లో నల్లగొండలో బీఆర్‌ఎస్ జెండా ఎగురాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చకిలం అనిల్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండలో ఎప్పుడూ లేనంత విధంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో చేసినందున తనకు మరో అవకాశం ఇవ్వాల్సి ఉందన్నారు. నల్లగొండలో ఐటీ హబ్‌తో ఇతర ప్రాంతాలకు పోకుండా ఇక్కడే తల్లి దండ్రుల వద్ద ఉండి ఉద్యోగం చేసుకునే విధంగా నిర్మించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కినట్లు తెలిపారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ, అభివృద్ధి ఫలాలు పొందినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ బీఆర్‌ఎస్ పార్టీలో అధికారం అనుభవించి నేడు కాంగ్రెస్‌లో చేరినందున ఆయనకు ఈ ఎన్నికల్లో తగిని గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి నీకు నచ్చలేదా..నీవు పార్టీ ఎందుకు మారావో చెప్పాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, సుంకరి మల్లేశ్ గౌడ్, మాలె శరణ్యారెడ్డి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, నవీన్ గౌడ్, పున్న గణేశ్, రామాలయం చైర్మన్ చకిలం వేణుగోపాల్ రావు, సంధ్యారాణి, డాక్టర్ చెరుకు సువాస్, సింగం లక్ష్మి, యాట జయప్రదారెడ్డి, చింతల యాదగిరి, రంజిత్, సింగారపు విజయ్, నాగరాజు పాల్గొన్నారు.



నల్లగొండ విద్యానగర్ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీ



బైకు ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ కారింగు పార్వతమ్మాజానయ్యగౌడ్

నల్లగొండ సిటీ, నవంబర్ 11 : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గెలవాలని కోరుతూ కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామం నుంచి దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు గ్రామస్తులు , బీఆర్‌ఎస్ శ్రేణులు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భూపాల్‌రెడ్డి భారీ మెజార్టితో గెలవాలని కోరుతూ సర్పంచ్ కారింగు పార్వతమ్మా జానయ్యగౌడ్ అమ్మవారికి 100 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడాల శివ, గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల రమేశ్, నాయకులు శీలం సైదులు, కందుల ప్రవీణ్,అనుముల సుధాకర్,కందుల నరేశ్, అనుముల అజయ్ తదితరులు ఉన్నారు.

## ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే: కంచర్ల కృష్ణారెడ్డి



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కంచర్ల కృష్ణారెడ్డి

నల్లగొండ సిటీ, నవంబరు 11: నల్లగొండ నియోజకవర్గ ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. కనగల్ మండలం కేంద్రానికి చెందిన స్ఫూర్తి స్కూల్ చైర్మన్ నక్కల రమేశ్ శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకుకృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాషా, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, ఎంపీటీసీ పాలకూరి సైదులు, కోఆపరేటివ్ డైరెక్టర్ ఎటెల్లి శంకర్‌నాథ్, గ్రామశాఖ అధ్యక్షుడు దోమలపల్లి యాదగిరి, వార్డు సభ్యులు శిరిషాల కిషన్, నక్క తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయం



తిప్పర్తి: మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరిన గౌడ సంఘం నాయకులు

తిప్పర్తి : నల్లగొండ గడ్డపై మరోసారి బీఆర్‌ఎస్ జెండా ఎగురడం ఖాయమని తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ గౌడ సంఘం నాయకులు తండు నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో నుంచి బీఆర్‌ఎస్ చేరారు. వారికి సైదులుగౌడ్ గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముచ్చట మూడోసారి అధికారం చేపట్టబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధి చూసి వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు అంతటి సైదులు, ఉయ్యాల జానయ్య, గుండు వెంకన్న, రవి, సైదులు,వెంకన్న ఉన్నారు.

## దీపాల కాంతుల వలె ప్రతి ఇల్లు వెలుగొందాలి

- ఉమ్మడి జిల్లా ప్రజలకు మంత్రి జగదీశ్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : దీపాల కాంతుల వలె ప్రతి ఇల్లు వెలుగొందాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు శనివారం ఓ ప్రకనటలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమావాస్య చీకట్లను తొలగిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. దీపాల కాంతుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు పక్కన కలెక్టర్ ఆర్ వీకర్ణన్, ఎస్పీ అపూర్వరావు

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- కేంద్రఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం, విజయ్ సింగ్ మీనా

నల్లగొండ, నవంబర్ 11: ఈ నెల 30న జిల్లాలోని సాధారణ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం, పోలీస్ పరిశీలకులు విజయ్‌సింగ్ మీనా జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల సుబ్రహ్మణ్యం, అవినాశ్ చంపావత్, ఆర్ కన్నన్, వ్యయ పరిశీలకుడు సతీశ్ గురుమూర్తి, డీఎం నిమ్జే, సంతోష్ కుమార్, పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా, వినీత్ ఖన్నా, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్‌లు ఎన్నికల యంత్రాంగంతో సమీక్ష చేసి ఎన్నికల నిర్వహణపై మాట్లాడారు. ఈ సందర్భంగా బాల సుబ్రహ్మణ్యం, విజయ్ సింగ్ మీనా మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయడానికి ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రకాల బృందాలు వారి విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం శిక్షణా కార్యక్రమాలు, ఈవీఎం, వీవీప్యాట్‌లు వినియోగించే విధానం, పోస్టల్ బ్యాలెట్ అవకాశం, మాక్ పోలింగ్, పార్టీల ర్యాలీలు, ఎన్నికల ఖర్చు లాంటివి ఆయా బృందాలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. అనంతరం ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్ వీ కర్ణన్ మాట్లాడుతూ ఈ నెల 13న అభ్యర్థుల నామినేషన్లు స్క్రూటినీ చేపట్టి, 15న ఉప సంహరణ, ఆ తర్వాత 30న ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఆ ప్రక్రియలకు ఎన్నికల సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 14,45 855 మంది ఓటర్లు ఉండగా 1,766 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఎలక్షన్ కోడ్ అమలు చేస్తూ వీడియోగ్రఫీ కూడా చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా డబ్బులు, మందు తరలించినా, లేదా పంపిణీ చేసినా పట్టుకునేందుకు పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు పట్టుబడిన నగదు, బంగారం కమిటీ ద్వారా పరిశీలన చేసి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజక వర్గానికి డీఎస్పీ స్థాయి అధికారితో నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ తరుపున ఫ్లయింగ్ స్క్వాడ్స్, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి ఇప్పటి వరకు 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుప్పలపల్లిలోని కౌంటింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయండి

నల్లగొండ, నవంబర్ 11: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, ఫిర్యాదు ఉంటే కేంద్ర ఎన్నికల పరిశీలకులకు నేరుగా తెలపాలని కలెక్టర్ ఆర్.వీకర్ణన్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు ఆర్.కన్నన్ 8712200653, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాలకు అవినాశ్ చంపావత్ నంబర్ 8143550654, మునుగోడు, నకిరేకల్ నియోజవకర్గాలకు బాలసుబ్రహ్మణ్యం నంబర్ 8143880655, వ్యయ పరిశీలకులు దేవరకొండ, మునుగోడుకు సతీశ్ గురుమూర్తి నంబర్ 81438 80650, సాగర్, మిర్యాలగూడకు డీఎం నిమ్జే నంబర్ 89770 54651, నల్లగొండ నకిరేకల్‌లకు సంతోష్ కుమార్ నంబర్ 8712180652 కేటాయించగా పోలీస్ పరిశీలకులుగా నల్లగొండ ,మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలకు విజ య్ సింగ్ మీనానంబర్ 8143880657 ,దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ 8143780 656 నంబర్లకు ఫిర్యాదులు చేయాలని పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన



తానేదార్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

తిప్పర్తి, నవంబర్ 11 : మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తాలూ, చెత్తలేకుండా తీసుకు రావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులు సహకరించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణ, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వెంటనే కాంటా వేయాలన్నారు. కార్యక్రమంలో డీఎం నాగేశ్వర్‌రావు, డీటీ లింగస్వామి, ఏపీఎం శ్రీదేవి, సీసీ ఎమేలియా పాల్గొన్నారు.